తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## అమ్మవారి సేవలో ఉడిపి పీఠాధిపతి

తిరుచానూరు, జూలై 28 ప్రభాతవార్త:




మంగళవారం శ్రీ పద్మావతి అమ్మవారిని ఉడిపి మఠ పీఠాధిపతి శ్రీ విశ్వప్రియ తీర్థ శ్రీపాద స్వామీజీ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు డిప్యూటీ ఈవో హరీంద్ర నాథ్, ఏ ఈ ఓ దేవరాజులు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు పరీక్షి ంచారు అనంతరం స్వామి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చ కులు బాబు స్వామి, సూపర్నెంట్ సురేష్, విజిలెన్స్ అధికారులు

## అన్ని దేవాలయాల్లో శ్రీవారి సేవ ద్వారా భక్తులకు సేవలు

### -టిటిడి ఈఓ రవిచంద్ర



తిరుమల, జులై 28ప్రభాతవార్తప్రతినిధి: రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఆలయాల్లో శ్రీవారి సేవ ద్వారా భక్తులకు సేవలందించేందుకు చూడాలని టిటిడి ఈఓ ముద్దాడ రవిచంద్ర సూచించారు. శ్రీవారి సేవకులు స్వామివారికి సేవ చేయడానికి తిరుమలకు రావడంతో బాటు తమ ప్రాంతాలు, గ్రామాల్లోని స్థానిక ఆలయాల్లో సేవలందించేలా ప్రోత్సాహించాలని చెప్పారు. శ్రీవారి సేవా సదన్ లో గ్రూప్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న రెండో విడత శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## కుప్పం ప్రజలను

# మా కుటుంబం మరువదు

### సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



అగరం గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

గుడుపల్లె, జూలై 28 ప్రభాతవార్త

నలభై ఏళ్లుగా సిఎం చంద్రబాబునాయుడును గెలిపిస్తూ వస్తున్న కుప్పం ప్రజలను తమ కుటుంబం మరువదని సిఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం మండలంలోని అగరం గ్రామంలో ఆమె పర్యటించి మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ తాను నిజం గెలవాలి కార్యక్రమం చేపట్టినపుడు కుప్పం ప్రజలు స్ఫూర్తినిచ్చారన్నారు. అలాగే తాను చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలుకు వస్తే చూపిన అపూర్వ ఆదరణ తాను మరువలేనని పేర్కొన్నారు. కుప్పం ప్రజలకు ఎంతో కొ ంత తిరిగి ఇవ్వాలనే తాను కుప్పం పర్యటనలకు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవిషయంగా ఎవరేం మాట్లాడినా పర్వాలేదని స్పష్టం చేశారు. నలభై ఏళ్ల క్రితం కుప్పం ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉంది అనే విషయంగా ప్రజలు ఆలోచించాలని కోరారు. దేశంలో ఏపినెం1 కావాలనేది సిఎం లక్ష్యం : దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్ కావాలనేది సిఎం చంద్రబాబు లక్ష్యం అని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ప్రజలకోసం ఆయన కష్టపడుతుంటారని ప్రజలు కూడా చేయూత అందించాలన్నారు. ప్రతినెలా అందించే పెన్షన్లు, ఇతర పథకాల వివరాలు ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారన్నారు. పథకాలు అందలేదంటే అధికారుల్ని ప్రశ్నిస్తుంటారన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వంతో చేయిచేయి కలపాలని పిలుపునిచ్చారు. సిఎం చంద్రబాబుకు ప్రజలకు సంపద సృష్టించి పంచాలనే విశ్వాసం ఉందన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ప్రజలు తలెత్తుకోలేని పరిస్థితిఉండేదన్నారు. ఆ సమయంలో ప్రజలు, తెదేపా, బిజెపి, జనసేన కార్యకర్తలు కేసులు ఎదుర్కొని ప్రజల ప్రభుత్వాన్ని మరలా అధికారంలో తెచ్చారన్నారు. మహిళలు పెద్ద ఎత్తున బయటకు వచ్చారన్నారు. ఇచి ్చన హామీ మేరకు సిఎం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రానికి సిఎం చం ద్రబాబుపై నమ్మకంతో రాజధాని అమరావతి రైతులు 33వేల ఎకరాల భూములు అప్పగించారన్నారు. రాజధాని కోసం మహిళలు వైఎస్సార్సీని ధీటుగా ఎదుర్కొన్నారన్నారు. అమరావతి ప్రజల మనసులో ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు ఏం కావాలో సిఎం చంద్రబాబు అది అమలు చేస్తారన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజలు, నాయకులు వర్గాలు పెట్టుకోకుండా కలసికట్టుగా పనిచేయాలని నారా భువనేశ్వరి సూచించారు. స్త్రీల సంతోషంతోనే కుటుంబాలు బాగు : స్త్రీలు సంతోష ంగా ఉంటేనే వారి కుటుంబాలు బాగు ంటాయని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. స్త్రీలను గౌరవించాలనేది సిఎం చంద్రబాబు నిర్ణయం అన్నారు. అందుకే మహిళల కోసం డ్వాక్రా సంఘాలకు తీసుకువచ్చారన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు లబ్ది కలిగిస్తున్నారన్నారు. కుప్పం ప్రాంతంలో సాగు, తాగునీటి అవసరాలకు 3600కోట్ల ఖర్చుతో 732కి.మీ.లదూరంలో ఉన్న కృష్ణాజలాలను శ్రీశైలం నుంచి తెచ్చారన్నారు. వీటికితోడు ముప్పై పరిశ్రమలు సైతం వచ్చాయని తద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు ఇక ్కడే లభిస్తాయన్నారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యత, విద్యా ప్రమాణాలు పెంచే చర్యలు తీసుకున్నారన్నారు. కార్యక్రమాల్లో కడ పి.డి. వికాస్ మర్మత్, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఎ శ్రీకాంత్, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, కార్పోరేషన్ డైరెక్టర్ బాబు, నేతలు హేమాంబరగౌడు, బేటప్పనాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో కీలకనేత "షో"కులు!

### -డాబు కోసం ఇతరుల పేర్లతో భారీగా ప్రకటనలు !?
### -గుప్పుమంటున్న ఆయన బాగోతం



ప్రభాతవార్తన్యూస్ నెట్‌వర్క్-తిరుపతి: నాయకుడిగా చేసిన మంచిపనులు జనం గొంతుకలో వినిపించాల్సింది పోయి వ్యక్తిగత ఆర్భాటం కోసం తిరుపతి టిడిపి పార్లమెంట్ నియోజకవర్గంలో ఓ కీలక నేత ఇతరుల పేర్లతో సొంత డాబుకోసం భారీ ప్రకటనలు ఇచ్చుకోవడం టిడిపి పార్టీలోనే గుప్పుమంటోంది. కొందరికి తెలియకుండానే పార్టీలో కీలక పదవుల్లో వున్న ఆయన వారి పేర్లతో ప్రకటనలు వేయించుకోవడం మాత్రం ఎంతవరకు మంచిదనేది బహిరంగ విమర్శలు. ఆయనకీలక పదవులు అనుభవిస్తూ చేసిన ఘన కార్యాలేంటో కరపత్రాలు ముద్రించి బహిరంగంగా జనంకు చెబితే బావుంటుం దని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా జనం పేరుతో ,అనుచరుల పేరుతో "షో"చేయడం ఎంతవరకు మంచిదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయన మంగళవారం సృష్టించుకున్న ప్రకటనల ఆర్భాటం నిర్వాకంతో తిరుపతి జనమేగాక చంద్రగిరి వాసులు కూడా విస్మయం చెందు తున్నారు. టిడిపిలో ఉంటూ పలు కీలక పదవులు అనుభవిస్తూ వైసిపికి చెందిన ఓ పత్రికకు ప్రకటనలు ఇచ్చుకోవడంపై మాత్రం ఆ నేత బిల్డప్‌పై టిడిపి నేతలు, శ్రేణులు ఆశ్చర్యపోతున్నారు. ఈ సంబరాల వెనుక కథేంటని ఆరా తీస్తున్నారు. పార్టీకి వ్యతిరేకమైన పత్రికలో భారీగా ప్రకటనలు గుప్పించుకోవడం మాత్రం ఆయన తీరుపై ఇంకా పాత పార్టీ వాసన, పాత జ్ఞాపకాలు వెంటాడుతున్నాయేమోనని రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సిఎం ,టిడిపి జాతీయ అధ్యక్షుడు, అధినేత చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పదేపదే పార్టీ నేతలకు ఆ పార్టీపై, ఆ పత్రికపై స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు.. ఆ శ్రేణులకు దూరంగా ఉండాలని ,రాజకీయ సాన్నిహిత్యం ప్రదర్శించొద్దని ఇటీవలే ఘాటుగా హెచ్చరించారు. అయితే తిరుపతిలో మాత్రం అధినేతల ఆదేశాలు గాలికొదిలేసినట్లుగా కనిపిస్తున్నాయనేది మంగళవారం చర్చ జోరందుకుంది. పార్టీ అధిష్ఠానం మాటలను పక్కనబెట్టి, ఓ కీలక టిడిపి నేత జన్మదిన ప్రకటనలు ఇవ్వడం ఇప్పుడు దుమారంగా మారింది. ఆ నేతకు పాత పార్టీపై మమకారం ఇంకా తగ్గలేదేమోనని, ఆయన మనసు ఇంకా వైసిపిలోనే ఉందంటూ టిడిపి శ్రేణులే ప్రశ్నలు సంధిస్తున్నాయి. మరోవైపు వైసిపి వర్గాలు కూడా ఈ పరిణామాన్ని ఆసక్తిగా గమనిస్తున్నాయి. పార్టీ ఇచ్చిన కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నాయకుడే ఇలా ఆ పత్రికలో ప్రకటన ఇవ్వడం రాజకీయంగా దుమారం రేపింది. పైకి టిడిపి లోలోపల వైసిపియేనా?' అనే ప్రశ్నలు ఇప్పుడు సామాజిక మాధ్యమంలోనూ వినిపిస్తున్నాయి. బయటకు టిడిపి విధేయుడిలా కనిపిస్తూ లోలోపల మాత్రం పాత అనుబంధాలను విడిచిపెట్టలేకపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరీ జరిగిన తప్పిదాలపై , ప్రజలకు ఆయన ఒరగబెట్టిన మంచి ఏంటో అనేది రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

## రెవెన్యూ, అటవీ శాఖ, ఎల్‌నినో ప్రభావంపై

# సాయి ప్రసాద్ సమీక్ష



తిరుపతి కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త :

రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్రం లోని రెవెన్యూ సమస్యలు, పట్టాదారు పాసు పుస్తకాలు, 22ఏ, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, అటవీ భూములు, వ్యవసాయం పై ఎల్ నినో ప్రభావం తదితర అంశాల పై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్, జేసి ఆర్.గోవింద రావు, డిఆర్ఓ జి. నరసింహులు, తిరుపతి, శ్రీ కాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డిఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, అగ్రికల్చర్ జే డి ప్రసాద్ రావు, ల్యాండ్స్ అండ్ సర్వే ఏ డి రామ చంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రీ సర్వే ను సమర్థవంతంగా నిర్వహించాలని రీ సర్వే కు వెళ్ళే ముందు భూ యజమానికి ముందస్తు సమాచారం పంపాలని తెలిపారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డు ల డిజిటలై జేషన్ ను తప్పులు లేకుండా చేయాలని ఆదేశించారు. ఎల్ ని నో కారణంగా వాతావరణం వేడెక్కడంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని, రైతులు కృత్రిమ ఎరువుల పై ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయం వైపు ఆసక్తి చూపేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.

## కన్నుల పండువగా ఊంజల్‌సేవ



శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాత్రి స్వామి అమ్మవార్ల ఊంజల్‌సేవను భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఆలయ ఇఓ బికె వెంకటేశులు, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డిలు హాజరు కాగా ఉత్సవంను ఘనంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి నాడు స్వామి అమ్మవార్ల ఉంజల్ సేవను నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలోమంగళవారం రాత్రి స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో సురేష్‌గురుకుల్, రాజేస్ గురుకుల్స్ కన్నులు మిరుమిట్లుగొల్పునట్లు ముస్తాబు చేసారు. ఆలయంలో ప్రదక్షిణ జరిపి ఆలయ ఆవరణలోని కోటమండపంలో సోమాస్కందమూర్తిని ఉయల్లో ప్రతిష్టించారు. నాలుగుకాళ్ళ మండపంలో దేవేరిజ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని ప్రత్యేక తయారు చేసిన ఊయల్లో ప్రతిష్టించారు. పండువెన్నెల్లో స్వామి అమ్మవార్ల ఊయలోత్సవం ను వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు పర్యవేక్షణలో ఊంజల్‌సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు పట్టణానికి చెందిన భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. ఏర్పాట్లును ఆలయ ఇన్స్ పెక్టర్ హరియాదవ్, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్, ఎఇఓ విద్యాసాగర్‌రెడ్డి పర్యవేక్షించారు.

## శాకాంబరి అలంకారానికి కాణిపాకం ఆలయం ముస్తాబు



కాణిపాకం, జూలై 28 ప్రభాతవార్త:

ఆషాడ పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది జరిగే శాకాంబరి ఉత్సవాలకు కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక్వామి ఆలయం ముస్తాబవుతోంది. ఆషాడ పౌర్ణమి పర్వదినంసందర్భంగా దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంతేశ్వరాయలంలోని శ్రీమరగదాంభికా దేవి, దుర్గాదేవి అమ్మవార్లకు, ప్రధాన ఆలయంలో శాకాంబరి అలంకారం (వివిధ రకాల కూరగాయలు, పండ్లుతో) నిర్వహించనున్నారు. ఈఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడానికి దేవస్థానం ఏర్పాట్లు చేస్తోంది. శాకంబరి అలంకారంకు కావలసిన వివిధ రకాల కూరగాయలు, పండ్లును భక్తులు, దాతలు విరాళంగా అందజేయాలని ఆలయ అధికారుల సూచన మేరకు పలువురు భక్తులు సుమారు 16 టన్నుల కూరగాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు వంకా, బెండ, మొక్క. జొన్న, ముల్లంగి, దోస, గుమ్మడి, కాప్సికం, గ్రోస్, కరివేపాకు, కొత్తమీర, క్యారెట్, బీట్‌రూట్, బంగాళాదుంపలు అరటి, వంటి తదితర కూరగాయలు, పండ్లుతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. దాతలు విరాళంగా అందించిన కూరగాయలు, పండ్లుతో దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంభిగా సమేత మణికంతేశ్వరాయలంలోని శ్రీమరగదాంభికా దేవి, దుర్గాదేవి అమ్మవార్లకు, ప్రధాన ఆలయంలోని మండపాలతోపాటు బంగారు ధ్వజస్థంభంలను సర్వాంగ సుందరంగా అలంకరిస్తున్నారు. మంగళవారం ఉదయం నుండి డెకరేషన్ చేసే వ్యక్తులు అలంకరణ పనులు చేస్తున్నారు. ఈపనులను మంగళవారం రాత్రికల్లా పూర్తి చేయాలని అహర్నిశలు శ్రమిస్తున్నారు.

## చెరువుపై పెత్తందారుల ఆటలు సాగవు

### పేదలకు అండగా ఉండి పోరాడుతాం: కూటమి, వైసిపి నాయకులు వెల్లడి.

చిట్వేలి, జూలై 28 , ప్రభాతవార్త:



పేద ప్రజలు బ్రతకడం కోసం ప్రభుత్వం కేటాయించిన అనుమతులను ఆదాయాలుగా మార్చుకున్న పెత్తందారుల ఆటలు ఇక సాగవని స్థానిక జనసేన నాయకులు అనాల సునీల్ కుమార్ అన్నారు. గడిచిన రెండు రోజులుగా చెరు వు పై తలెత్తిన వివాదానికి పేద లకు మద్దతుగా మంగళవారం చెరువు వద్ద జనసేన నాయకులు కనకరాజా, సునీల్ నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ గడిచిన మూడు సంవత్సరాల నుంచి చెర్లోపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు జీవన భృతిగా నమ్ముకున్న వందలాదిమందిని చెరువులోనికి రానివ్వకుండా నాయకుల అండతో గుత్తాధిపత్యం చేస్తున్నారని అన్నారు. హక్కుదారులు ఎవరు, అనుభవదారులు ఎవరు నిర్ణయించి న్యాయం చేయవలసిన అధికారులు మోనంగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి పేదలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. ఇందులో పగడాల శివ, టిడిపి టౌన్ అధ్యక్షుడు పగడాల వెంకటేష్, బాలకృష్ణ యాదవ్, చిన్న రాయల్, మాదినేని రాజ, గిరిజనులు చెర్లోపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### యల్లమ రాజు చెరువు ఎవరి సొత్తు కాదు... మాజీ ఎమ్మెల్యే కొరముట్ల.

కొరముట్ల మాట్లాడుతూ చెరువు అందరి ఆస్తిని, కొందరు కాజేయడం ఏమిటని అన్నారు. వేలంపాట కాలపరిమితి ముగిసిన పేదలను భయభ్రాంతులను చేస్తూ నాయకులు, అధికారుల అండదండలతో చేపలను బయటికి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చందాల్సిన వాటిని స్థానికంగా ఉన్న కొందరు నాయకులు వారి శ్రమను దోచుకుంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వినతి పత్రాన్ని సమర్పించి పేదలకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చెవ్వ శ్రీనివాసులురెడ్డి, ఎల్వీ మోహన్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, తల్లెం భరత్ కుమార్ రెడ్డి, నవీన్, గిరిబాబు రాజు, నరసింహ రాజు, తేజ, నారాయణ, మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య తదితరులు, బాధిత గిరిజనులు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంచే ఇక ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ

శ్రీకాళహస్తి, జూలై 28 ప్రభాతవార్త



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో గిరిప్రదక్షిణ గురించి పలు మార్లు చాగంటి కోటేశ్వరరావు తమ ప్రవచనాల్లో పేర్కొన్నారు. అంతేకాక రాజకీయ నాయకులు కూడా గిరి ప్రదక్షిణకు సంబంధించి దేవాదాయశాఖ స్పందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ఇఓ బికె వెంకటేశులు స్పందించారు. మంగళవారం 'పౌర్ణమి' సందర్భంగా గిరి ప్రదక్షిణకు శ్రీకారం చుట్టారు. గత కొంత కాలంగా పౌర్ణమి సందర్భంగా భక్తులే వెళుతున్నారు. కొందరు ధార్మిక వాదులు గిరి ప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. ఆంధ్ర రాష్ట్రంలోని ఉమ్మడి చిత్తూరుజిల్లా నుంచి సమీపంలోని అరుణాచలంకు పౌర్ణమి రోజు నిర్వహించే గిరి ప్రదక్షిణకు పోలోమని తరలి వెళుతున్నారు. అక్కడ సవాలక్ష సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయ స్థల పురాణంలో ఎందుకు గిరిప్రదక్షిణ చేయాలనే అంశంపైఅధ్యయనం చేసిన వేదపండితులు, అర్చకుల సలహామేరకు గిరి ప్రదక్షిణ నిర్వహించుటకు నిర్ణయించారు.

### శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణ ఎందుకు చేయాలి?

శ్రీకాళహస్తిలో గిరి ప్రదక్షిణ ఎందుకు చేయాలనే అంశానికి సంబంధించి గ్రంథాల్లో స్పష్టంగా పేర్కొనబడినట్లు పండితులు చెబుతున్నారు. ఏ దివ్యక్షేత్రంలో అయితే జలం, శిఖరం, భూమి, వాయువు, మానుత్యం కలిగి ఉంటాయో అలాంటి దివ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణ మోక్షానికి మార్గమని చెబుతున్నాయని వివరిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి పడమర దిక్కున ఉత్తరవాహినిగా జీవనది స్వర్ణముఖి ప్రవహిస్తుంది. అంతేకాక 32 తీర్థాలున్నాయి. ఇక ఆలయానికి చుట్టూ సుమారు 21 కిలోమీటర్ల వైశ్యాలంలో కొండలు (కైలాసగిరులు), విశాల మైన భూమి, వాయువు ఇక్కడి ఆలయంలో పరమేశ్వరుడు వాయురూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలివ్వటమే కాకుండా జీవితాన్ని ప్రసాదిస్తున్నారు. అంతేకాక స్వామి ఉత్సవం నాలుగుమాడావీధుల్లో దర్శనమిచ్చి మళ్ళీ ఆలయంలోనికి వెళుతున్నారు. ఇక మనుష్యులు అన్ని ఉన్న దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి కాబట్టి ఈ దివ్యక్షేత్రంలో గిరి ప్రదక్షిణ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ వాస్తవాన్ని గుర్తించిన దేవాదాయ శాఖ 'గిరి ప్రదక్షిణకు' అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

### గిరి ప్రదక్షిణ మార్గం లో సకల సదుపాయాలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం రాబోవు రోజుల్లో గిరి ప్రదక్షిణను ప్రజల్లో నమ్మకం కల్గించుటకు పౌర్ణమి రోజు గిరి ప్రదక్షిణను కొంత కాలం దేవస్థానం సారధ్యంలో నిర్వహించుటకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో మంగళవారం గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తులను అలవాటు చేయటానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసారు. కాగా గిరిప్రదక్షిణలోని అంజూరు వారి మండపం వద్ద రాత్రి 7.30గంటల నుంచి 10.30గంటల వరకు ఉచిత అల్పాహారం, ప్రసాదాలను అందించాలని నిర్ణయించారు. కాగా రెండు ఉచిత బస్సులను ఏర్పాటు చేసారు. ఇక ఈ మార్గంలో సుమారు 2కోట్లతో విద్యుత్ వెలుగులను అందించుటకు కూడా ప్రణాళికలు సిద్ధం చేసారు. ఇలా గిరి ప్రదక్షిణను అభివృద్ధి పరుచుటకు దేవాదాయశాఖ నిర్ణయించింది.

## కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం

### -ఇరువురు పరిస్థితి విషమం

తిరుపతిక్రైమ్, జులై 28ప్రభాతవార్త:

తిరుపతి నగరంలో జరిగిన రోడ్డుప్రమాదంలో కారును ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా మారింది. తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్లిస్ హోటల్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటన. తిరుపతి నుండి రేణిగుంట వైపు వెళుతున్న ద్విచక్ర వాహనానికి ఉన్నట్లుండి కారు అడ్డు రావడంతో ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిరక్ష ్యంగా వాహనాన్ని నడిపి సమీప పెట్రోల్ బంకు డివైడర్ ను డీ కొని ఆగింది. అక్కారంపల్లికి చెందిన సన్ని, రాజంపేటకు చెందిన కేజీ దీపులకు తలకు బలమైన గాయాలు కావడంతో ఇరువురు పరిస్థితి విషమంగా మారింది. సన్నిని వేలూరు తరలించారు. సన్ని, తేజ్ దీప్ ఇరువురు స్నేహితులు రాజంపేటకు వెళ్ళవలసిన బస్సు తప్పిపోవడంతో రేణిగుంటలో రైలు కోసం వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఈస్టు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

29CTR 3:29CTR 3.qxd 7/28/2026 10:53 PM Page 1



# తిరుపతి డివిజన్

## మెగా డిఎస్సీపై బహిరంగ చర్చకు సిద్ధమా !?

**-మీ హయాంలో ఎన్ని ఉద్యోగాలిచ్చారో చెప్పండి**
**-వైసిపికి తెలుగుయువత సవాల్**




తిరుపతి,జూలై 28(ప్రభాతవార్త): గతంలో రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో ఎన్ని టీచర్ ఉద్యోగాలు ఇచ్చారో చెప్పే దమ్ము వైసిపి అధినేత జగన్‌కు ఉందా అని తెలుగుయువత సవాల్ విసిరింది.మాజీమంత్రి రోజా కి అబద్దాలు చెప్పడమే పనిగా పెట్టుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అనతికాలంలోనే చేపట్టిన మెగా డిఎస్సీ పై జగన్, వైకాపా పార్టీ చేస్తున్న అసత్య ప్రచారంపై తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మంగళవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మైలారపు అశోక్, యూనివర్సిటీ అధ్యక్షుడు వెంకటేష్ నాయుడు,నగర అధ్యక్షుడు అవిలాల వెంకటేష్ యాదవ్‌తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు. 2019 – 24 వరకు ఒక్క టీచర్ ఉద్యోగం కాద ఇవ్వని జగన్మోహన్ రెడ్డి 16 వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ చేసిన కూటమి ప్రభుత్వంపై విద్యాశాఖ మంత్రి యువ నేత నారా లోకేష్‌పై అసత్య ప్రచారాలు పాల్పడుతున్నాడని విమర్శించారు. దమ్ము ధైర్యం ఉంటే మెగా డిఎస్సీ పై బహిరంగ చర్చకు ఆ పార్టీ నాయకులు ఎవరైనా చర్చకు సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు. వైకాపా నేతలు సిద్ధమా అని బహిరంగ సవాల్ విసిరారు .ఎంతో పారదర్శకంగా జరిగిన డిఎస్సీపై ఒక సంవత్సరం తర్వాత అవకతవకలు జరిగాయని అసత్య ఆరోపణలతో నిరుద్యోగ యువతను పక్కదారి పట్టించేటట్లు కుట్రలు చేస్తున్నారని, దీన్ని నిరుద్యోగులు అంతా గమనించి వైకాపా ప్రచారాన్ని ఎవరు నమ్మడం లేదని వారన్నారు . తిరుపతిలో ఇంటర్మీడియట్ కళాశాలల్ని భయబ్రాంతులకు చేసి విద్యార్థులు బలవంతంగా తీసుకొచ్చి ర్యాలీ చేయడం జరిగిందని అన్నారు. అబద్దాలు చెప్పడంలో మాజీ మంత్రి రోజా దిట్టని, వైకాపా నేతలు చేస్తున్న ఆరోపణలు నిజం లేదని ,150 సార్లు కోర్టుకు వెళ్ళినా, కోర్టు చీవాట్లు పెట్టి కేసులు కొట్టేయడం జరిగిందని అన్నారు .రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు రాబోవు రోజుల్లో వైకాపా తీరుపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు. నిరుద్యోగ యువత ఎవరూ వైసీపీ మాయమాటల ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోడి. గంగాధర్,కుసుమ స్వరాజ్, ఉపేంద్ర, సురేంద్ర, పవన్, వంశీ, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువసేన

**రాష్ట్ర కార్యదర్శిగా శివకుమార్ నియామకం**



తిరుపతి,జూలై 28(ప్రభాతవార్త): ముదిరాజ్ యువసేన రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతికి చెందిన శివకుమార్ ముదిరాజ్ నియామకమయ్యారు. ఈ మేరకు ఆయన నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ముదిరాజ్ తెలిపారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లను చైతన్యపరుస్తూ వారి హక్కులకు ఆర్థిక రాజకీయ విద్యసామాజిక రంగాల్లో ప్రాధాన్యతకు కృషి చేస్తానని తెలిపారు.

## ఉన్నత స్థాయికి ఎదగడానికి క్రీడలు ముఖ్యం



సత్యవేడు, జూలై 28 (ప్రభాతవార్త): సత్యవేడు పట్టణంలో ఛాంపియన్‌షిప్–2026 నియోజకవర్గ స్థాయి క్రీడా ఎంపికలు సత్యవేడు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొన్నారు. క్రీడలో పాల్గొన్న యువ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్ సాధ్యమవుతుంది. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తోంది. సత్యవేడు నియోజకవర్గం నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు ఎదిగి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని కోరుతున్నానని తెలిపారు. ఈ ఎంపికల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అథ్లెటిక్స్, బెస్, యోగా, హాకీ, అర్చరీ,బాక్సింగ్, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్ తదితర క్రీడా విభాగాల్లో క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఎంపికలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో రవి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎస్ఐ లావణ్య, ప్రధానోపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు, క్రీడా అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగనున్న జిల్లా స్థాయి పోటీల్లో సత్యవేడు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించనుండగా, విజేతలను అధికారులు అభినందించి వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాఫిక్‌కు అంతరాయంగా మారిన కంకర లారీలు



సత్యవేడు, జూలై 28 (ప్రభాతవార్త): సత్యవేడు పట్టణంలో ఉదయం, సాయంత్రం వేళల్లో బజారుకు రావాలంటేనే భయం భయంగా మారింది. కొద్దిగా రోజుల విరాం అనంతరం మళ్లీ మండలంలోని చమర్తకండ్రిగ నుంచి హెవీ టన్నేజీతో భారీ లారీలతో కంకర తరలించడం వేగవంతంగా సాగుతు ఈ లారీల తాకిడికి ఎప్పుడో వేసిన ఆర్అండ్‌బీ రోడ్డు పూర్తిగా అధ్వానంగా తయారైంది. సాయంత్రం వేళలో విద్యార్థులు పాఠశాల నుంచి ఇంటికి ఇంటి నుంచి పాఠశాలలకు వెళ్లడం భయం గుప్పిట్ల మధ్య సాగుతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బజారుకు వచ్చి షాపింగ్ చేయాలన్నా సాయంత్రం వేళలో ఈ హెవీ కంకర లారీలతో సత్యవేడు పట్టణ వాసులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. మూడురోడ్ల కూడలిలో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం, టవర్‌క్లాక్ పరిసరాలు ఇప్పటికే అక్కడక్కడ పెచ్చులూడిపోతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానిక దుకాణదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్అండ్‌బీ శాఖ మొద్దు నిద్ర ఉండడం వల్ల పట్టణ రోడ్లు మరోపక ఆక్రమణలకు గురవుతున్నాయి. రోడ్ల మీదకే అంగళ్ళను నిర్వహించుకుంటున్నా పట్టించుకునే దిక్కు లేదు. అయితే ఆర్టీవో ఆకస్మిక దాడులు లేకపోవడంవల్లే ఈ కంకర తరలింపు మాఫియా ఇష్టానుసారం వ్యవహరిస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## శ్రీ బాలాజీ ఆసుపత్రిలో అంతర్జాతీయ కాలేయ వ్యాధి నివారణ దినోత్సవం



రేణిగుంట జూలై 28 (ప్రభాతవార్త): రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో ఉన్న శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నందు మంగళవారం అంతర్జాతీయ కాలేయ వ్యాధి నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ శరీరంలో కాలేయం గొప్ప యంత్రం లాంటిది అన్నారు. కాలేయానికి వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైపటైటిస్ నందు ఏ బి సి డి నాలుగు రకాలు ఉన్నాయన్నారు. కామెర్లు హైపటైటిస్ చెందిన వ్యాధి అన్నారు. కళ్ళు పచ్చబడడం, అలసట, ఆకలి కాకపోవడం హైపటైటిస్ లక్షణాలు అన్నారు. హైపటైటిస్ ఏ బి లకు అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. సకాలంలో పరీక్షలు చేయించుకొని ప్రారంభ దశలో వ్యాధుల నిర్ధారణ అయితే చికిత్సలు చేయించుకోవాలన్నారు. 2030 నాటికి ప్రపంచంలో కాలేయ వ్యాధిగ్రస్తులు ఉండకూడదనీ అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ ప్రధాన ఉద్దేశం అన్నారు. హైపటైటిస్ బి వ్యాధి సంబంధించిన వైరస్ ను కనుగొని వ్యాక్సిన్ తయారీ కోసం కృషి చేసి నోబెల్ బహుమతి తీసుకున్న బరుచ్ బ్లంచర్స్ జన్మదినాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయ కాలేయ వ్యాధి నివారణ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ కాలేజీ డీన్ డాక్టర్ హనుమంతరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరాస్వామి, హెచ్ఆర్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఏ ఈ ఓ డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, వైద్యులు డాక్టర్ జయ భాస్కర్, డాక్టర్ మునీశ్వర్ రెడ్డి, డాక్టర్ నాగరాజు, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ సుజాత, డాక్టర్ మను, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి : ఎంవిఐ



నారాయణవనం, జూలై 28 (ప్రభాతవార్త) : విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలను కలిగి వుండాలని నగరి ఎంవిఐ సి వాసుదేవరెడ్డి తెలిపారు. పరమేశ్వరమంగళంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్–2లో మంగళవారం విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరి మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ సి వాసుదేవరెడ్డి, ఏజిఎం డాక్టర్ సురేష్, ప్రధానోపాధ్యాయులు కె గోపిల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వంతో పాటు సేవాభావం కలిగి వుండాలన్నారు. సమాజానికి మంచి పౌరులుగా ఎదగడం కోసం పదువులు అవసరం వుంటుందన్నారు. పదువులు కేవలం హక్కులుగా కాకుండా బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రమాణస్వీకారం చేసిన విద్యార్థి నాయకులను అభినందించారు.డీన్ గోపినాథ్, ఇంచార్జీలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి రెండేళ్లు నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమం



నాగలాపురం, జూలై 28 (ప్రభాతవార్త): సత్యవేడు నియోజకవర్గ ప్రోగ్రాం కో–ఆరినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు నాగలాపురం మండల అధ్యక్షుడు ప్రణీత్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రీనివాసయాదవ్, జనరల్ సెక్రటరీ పార్థీబన్, తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండీ కుమార్, సూచనల మేరకు నాగలాపురం బూత్ నెం.211లో డోర్‌టు డోర్ ప్రోగ్రాం నిర్వహించారు. మన ప్రభుత్వంలో అభివృద్ధి పనుల, పొందుతున్న సంక్షేమాలు గురించి సామాన్య ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి నెల్సన్ మండేలా, బూత్ కన్వీనర్ ఏళుమలై, కో–కన్వీనర్ సుధ, నాయకులు పురుషోత్తమన్, నాగయ్యన్, యువరాజు, దాము పాల్గొన్నారు.

## జాతీయ రహదారి వర్షపు నీటి కాలువలో మహిళ మృతదేహం

**40–45 ఏళ్ళ వయస్సు నీలం రంగు పంజాబీ డ్రెస్**

చంద్రగిరి, జూలై 28 (ప్రభాతవార్త): చంద్రగిరి బైపాస్ జాతీయ రహదారిలో వర్షపు నీటి కొరకు నిర్మించిన కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని మంగళవారం హైవే పెట్రోలింగ్ పోలీసులు గుర్తించారు. ఈ మేరకు చంద్రగిరి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. సుమారు 40 – 45 ఏళ్ళ వయస్సున్న మహిళ నాలుగైదు రోజుల క్రితం మరణించినట్లుగా భావిస్తున్నారు. ఒక చేయి ఎముక విరిగినట్లు గుర్తించారు. మృతురాలు నీలం రంగు పంజాబీ డ్రెస్ ధరించివున్నది. నలుపు–తెలుపు వెంట్రుకలతో మధ్య వయస్కురాలిగా వున్న మహిళ ఆచూకీ కొరకు ఎవరైనా వెతుకుతున్నట్లయితే చంద్రగిరి పోలీసులను సంప్రదించాలని కోరారు. చంద్రగిరి ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ 9490617880, సబ్ ఇన్‌స్పెక్టర్ 8917980750 నెంబర్లకు కాల్ చేసి సంప్రదించాలని కోరారు.

## సిపిఐ పల్లెబాటను విజయవంతం చేయండి.!

**నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.వై.రాజా**



చంద్రగిరి, జూలై 28 (ప్రభాతవార్త): భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ప్రజా సమస్యలపై చేపడుతున్న పల్లెబాట పాద యాత్రను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.వై.రాజా కోరారు. చంద్రగిరిలో మంగళవారం పార్టీ మండల కార్యదర్శి ఎన్.శ్రీరాములు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు ఆగస్టు 6 నుండి గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలలో పాదయాత్రలు నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. చంద్రగిరిలో త్రాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, శ్మశానాలకు దారి వంటి సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాబు, పార్వతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడుగా సదుం శోభన్‌బాబు



రామచంద్రాపురం, జూలై 28 (ప్రభాతవార్త): వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడుగా సి.రామాపురంకు చెందిన సదుం శోభన్ బాబును రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని వాల్మీకల బలోపేతానికి కృషి చేస్తానన్నారు. వాల్మీకులకు ఎస్టీ పునరుద్ధరణ, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి ఆవరణలో గల వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సి.రామాపురంకు చెందిన కొట్టే నరశింహారెడ్డి, మల్లంగుట మునిరామిరెడ్డి, చంద్రగిరి రంజిత్ కుమార్ రెడ్డి ఆయనను దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు.

## సుబ్రమణ్యం మృతదేహంతో రోడ్డుపై బైఠాయింపు

**పోలీసులపై కేసు నమోదుకు డిమాండ్**



రామచంద్రాపురం, జూలై 28 (ప్రభాతవార్త): పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్ళి అవమాన పరిచారని ఆత్మహత్యకు పాల్పడిన సుబ్రమణ్యం కుటుంబసభ్యులు, గ్రామస్థులు మృతదేహంతో రోడ్డుపై బైఠాయించారు. రాయల చెరువు పేట గ్రామానికి చెందిన సుబ్రమణ్యంకు అదే గ్రామానికి చెందిన జనసేన మండల పార్టీ అధ్యక్షుడు సంజీవి హరి కుటుంబాల మధ్య ఆదివారం స్వల్ప ఘర్షణలు చోటు చేసుకున్నాయి. దీంతో సంజీవి హరి, సుబ్రమణ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సుబ్రమణ్యంను పోలీస్ స్టేషన్‌కు విచారణకు పిలిపించి కుటుంబ సభ్యుల ఎదుట కొట్టడంతో మనస్థాపం చెంది సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సుబ్రమణ్యం ఆత్మహత్యకు పాల్పడటంతో ఆగ్రహించిన గ్రామస్థులు రాయలచెరువు – పచ్చికాపల్లం ప్రధాన రహదారిపై రాయలచెరువు పేటలో రోడ్డుపై బైఠాయించి పోలీసులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో డిఎస్పీ ప్రసాద్, ఇన్‌చార్జ్ సిఐ సంఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు.

## ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి పలకాలి



విజయపురం, జూలై 28 (ప్రభాతవార్త): టీడీపీ ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలకు స్వస్తి పలకాలని వైసీపీ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి గోవర్ధన్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎం అగరం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి రోజాపై ప్రభుత్వం కక్షపూరితంగా తప్పుడు కేసు పెట్టి భయబ్రాంతులకు గురి చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక మహిళా నాయకురాలిని రాజకీయంగా ఎదుర్కొలేక ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి ప్రతిపక్షం గొంతుకను నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గు చేటన్నారు. మా రోజమ్మ ఏ తప్పు చేయదని, తప్పుడు కేసులకు భయపడే వ్యక్తి కాదని ఆమెకు అండగా వైసీపీ నాయకులు అండగా నిలుస్తారని చెప్పారు. విలేకరుల సమావేశంలో అగరం రామకృష్ణసింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు బాలకృష్ణమనాయుడు, స్థానిక వైసీపీ కార్యకర్తలు ఉన్నారు.

## పార్టీతో కలసి పనిచేయండి

**తిరుమల తిరుపతి అభివృద్ధికి మరింత కృషి చేయాలి–జెబికి మంత్రి లోకేశ్ నిర్దేశం**



తిరుపతి,జూలై 28(ప్రభాతవార్త): తిరుపతి వంటి కీలక నియోజకవర్గంలో పార్టీలో నేతలు,కార్యకర్తలతో కలసి పనిచేయాలని,పార్టీ బలోపేతానికి మరింతగా దృష్టి పెట్టాలని టిడిపి జాతీయ కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి,మంత్రి నారాలోకేశ్ నిర్దేశం చేశారు. తిరుమల తిరుపతి అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా మరింత కృషి చేయాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ నూతన ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టిన జెబి శ్రీనివాస్ మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి నారా లోకేష్‌ని తాడేపల్లి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి నియోజకవర్గ పార్టీ బాధ్యతలను అప్పగించినందుకు మంత్రి లోకేష్‌కి జెబి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు అంకితభావంతో పనిచేస్తానని, నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా కృషి చేయాలని లోకేశ్ సూచించారు. తిరుపతి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడం, ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడం, స్థానిక సంస్థల ఎన్నికలకు తదితర అంశాలపై జెబితో మంత్రి లోకేశ్ చర్చ జరిగింది.

## ధర్మరాజులస్వామి తిరునాళ్లకు ఎమ్మెల్యే ఆదిమూలంకు ఆహ్వానం

నారాయణవనం, జూలై 28 (ప్రభాతవార్త) : మండలకేంద్రంలోని నారాయణవనం మేజర్ పంచాయతీలో ప్రసిద్ధి చెందిన ద్రౌపతీదేవి సమేత ధర్మరాజులస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు ఆలయ కమిటీ చైర్మన్ దేశప్పరెడ్డి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7 నుంచి 17వ తేది వరకు ఈ ఉత్సవాలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 - కబడ్డీలో

**ప్రశాంత్ స్కూల్ విద్యార్థి విజయం**



తిరుపతి హెల్త్, జూలై 28, ప్రభాతవార్త: ప్రశాంత్ స్కూల్, టాటానగర్‌కు చెందిన విద్యార్థి సి.చరణ్ అమరావతి ఛాంపియన్‌షిప్ 2026 కబడ్డీ పోటీలలో అండర్ 17 విభాగంలో పాల్గొని తన ప్రతిభను చాటుతూ 2026 ఆగస్టు 5వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.చరణ్ సాధించిన ఈ విజయం పట్ల పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ హర్షం వ్యక్తం చేస్తూ అతనికి అభినందనలు తెలియజేస్తున్నారు. ఆగస్టు 5వ తేదీన జరగనున్న జిల్లా స్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## స్విమ్స్ ఆధ్వర్యంలో కుప్పంలో పింక్ బస్ ద్వారా

**ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్, సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం విజయవంతం**
**– ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ హాజరు**
**– 380 మందికి ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ**



తిరుపతి హెల్త్, జూలై 28, (ప్రభాతవార్త): శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో కుప్పం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం సూపర్ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం, పింక్ బస్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు. 300 మందికి సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు, 80 మందికి పింక్ బస్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సూపర్ స్పెషాలిటీ శిబిరంలో కార్డియాలజీ, సిటి సర్జరీ, జనరల్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, రేడియాలజీ విభాగాల వైద్యులు వైద్యసేవలందించారు. బిపి, షుగర్, ఇసిజి, ఎకో పరీక్షలు చేశారు. రెండు పింక్‌బస్సుల ద్వారా మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శాంతారాం, పీకేఎం చైర్మన్ డాక్టర్ సురేష్, మాజీ ఎమ్మెల్సీ, మాజీ బోర్డు సభ్యులు గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఏరియా హాస్పిటల్ కమిటీ వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మాజీ ఎంపిపి వెంకటేష్, కడ, ఇతర విభాగాల అధికారులు, కడ అడ్వైజర్ రాజ్ కుమార్, నాయకులు డాక్టర్ సుధీర్, ఏరియా ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ ప్రశాంత్, విజయకుమార్ రెడ్డి, కాశి స్వామి, రేఖ, మంజునాథ్, స్విమ్స్ వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటేరులో గడప గడపకు సుపరిపాలన

**–2ఏళ్ల నమ్మకం–అభివృద్ధి సంక్షేమం**



తిరుపతిరూరల్, జూలై 28 (ప్రభాతవార్త): తిరుపతిరూరల్ మండలం ఓటేరు గ్రామ పంచాయతీలో '2ఏళ్ల నమ్మకం– అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా చంద్రగిరి నియోజకవర్గ అబ్జర్వర్ పనబాక భూలక్ష్మీ పాల్గొని ప్రచారానికి మరింత ఉత్సాహాన్ని చేకూర్చారు. గ్రామంలోకి చేరుకున్న నేతలను స్థానిక మహిళలు హారతులతో తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లబ్దిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న ప్రయోజనాలపై అభిప్రాయాలను సేకరించారు. పథకాలు అమలుపై ప్రజలు వ్యక్తపరిచిన అభిప్రాయాలను ఆసక్తిగా విన్న ఈశ్వర్‌రెడ్డి,సుధారెడ్డి, భూలక్ష్మీ ప్రభుత్వ పనితీరుపై ప్రజల స్పందన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓటేరు టిడిపి అధ్యక్షుడు మోహన్‌కుమార్, లోకేష్, సూర్యకిరణ్, ఇస్మాల్, బిజెపి అధ్యక్షుడు ఈశ్వర్, పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, యూనిట్ క్లస్టర్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థికి అభినందనలు



పాకాల, జూలై 28, ప్రభాతవార్త: జాతీయ స్థాయి ఎన్‌సీసీ క్యాంపులో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థి రామ్ రాజ్‌ను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ డి. సుజాత, అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. 29 ఆంధ్రా బెటాలియన్ ద్వారా ఈ నెల (జూలై) 16 నుండి 25 వరకు సికింద్రాబాద్‌లో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌లో రామ్‌రాజ్ పాల్గొన్నాడని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ క్యాంపులో భాగంగా విద్యార్థి డ్రిల్, షూటింగ్, విపత్తుల నిర్వహణ సామాజిక సేవ, యోగా వంటి పలు ముఖ్యాంశాలలో శిక్షణ పొందారని వివరించారు. ఈ అభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ కుమార్, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ ఈశ్వరబాబు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఎటువంటి భరోసా లేదు

**– డాక్యుమెంట్ రైటర్ల ఆవేదన**
**– 396 జీవోను తక్షణమే రద్దు చేయాలి**
**– పాకాలలో 9వ రోజుకు చేరిన దస్తావేజు లేఖర్ల నిరవధిక సమ్మె**



పాకాల, జూలై 28, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 396ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పాకాల మండల దస్తావేజు లేఖర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట చేపట్టిన పెన్ డౌన్ నిరవధిక సమ్మె 9వ రోజుకి చేరి ఉధృతంగా కొనసాగుతోంది. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు, స్టాంప్ వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మురళి, ఉపాధ్యక్షుడు అన్వర్, కార్యదర్శి వెంకటముని, సంయుక్త కార్యదర్శి యశ్వంత్, నాయకులు మదన, సాహిర్ తదితరులు మాట్లాడుతూ జీవో 396తో రిజిస్ట్రేషన్ వ్యవస్థను కార్పొరేటీకరణ మరియు ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లడం దారుణమన్నారు. దీనివల్ల ఈ వృత్తిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు, అనుబంధ వృత్తుల వారు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ఆస్తి రిజిస్ట్రేషన్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం వల్ల ప్రజల వ్యక్తిగత సమాచారానికి, ఆస్తుల వివరాలకు భద్రత ఉండదని హెచ్చరించారు. దస్తావేజు లేఖర్ల సమ్మెతో పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. దీంతో దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు సేవలు అందుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే జీవో 396ను రద్దు చేసి న్యాయం చేయాలని, లేని పక్షంలో తమ పోరాటాన్ని మరిన్ని రూపాల్లో తీవ్రతరం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రతినిధులు హారీషా, ఆలియా, రజిని, పూజిత, హేమలత, ధనలక్ష్మి, రమ్య, ధరణి, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి వర్సిటీకీ అత్యుత్తమ ర్యాంకు



తిరుపతి,జులై 28(ప్రభాతవార్త): టెక్నాలజీ ఇన్నోవేషన్ సపోర్ట్ సెంటర్ వార్షిక కార్యకలాపాలలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం అత్యుత్తమ పనితీరుకు ఎక్స్‌లెంట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన సమావేశ నిర్ణయాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమకి సమన్వయకర్త ఆచార్య పి. జ్యోత్స్న, సహసమన్వయకర్త డాక్టర్ డి. సుజాత అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఆర్. ఉష పాల్గొన్నారు.

29CTR6:29CTR6.qxd 7/28/2026 10:57 PM Page 1



# తల సేమియా వ్యాధిగ్రస్తులకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్

## సీఎం సతీమణి నారా భువనేశ్వరి




కుప్పం, జూలై 28 ప్రభాతవార్త

తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఎన్టీఆర్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పడటంలో భాగంగా మంగళవారం కుప్పం ఏరియా ఆసుపత్రిలో తిరుపతి స్విమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున తల సేమియా వ్యాధిగ్రస్త పిల్లలకు సురక్షితమైన రక్తాన్ని ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు .కుప్పంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించడం పట్ల స్విమ్స్ ప్రతినిధులను అభినందించారు .ముందస్తు జాగ్రత్తలు చెప్పడం, మహిళల్లో చైతన్య కల్పించడంతో క్యాన్సర్ ముప్పు నుంచి రక్షించవచ్చని ఆమె పేర్కొన్నారు .ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సైతం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుప్పం అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. కుప్పానికి ఒకేసారి ముప్పై పరిశ్రమలు తీసుకువచ్చారన్నారు. తద్వారా వేలాదిమందికి స్థానికంగానే ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గతంలో కుప్పం నుంచి ఉద్యోగాల కోసం కర్ణాటకకు వలసలు వెళ్లే వారన్నారు. డీఎస్సీ నిర్వహణపై వైఎస్ఆర్సీపి చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కుప్పం ప్రజలు తనను ఎంతగానో ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, పికేఎం యుడా చైర్మన్ డాక్టర్ బి.ఆర్ సురేష్ బాబు, టిటిడి బోర్డు సభ్యు డు వైద్య శాంతర్నా ,స్విమ్స్ ప్రతినిధులు, ఏరియా ఆసుపత్రి వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రెస్కో చైర్మన్ ప్రతాప్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రారంభమైన అమరావతి ఛాంపియన్‌షిప్ -2026 నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు



తిరుపతి క్రీడ, జూలై 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమరావతి ఛాంపియన్‌షిప్–2026 నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ సాప్ బోర్డు సభ్యులు శ్రీధర్ వర్మ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి ఛాంపియన్‌షిప్–2026 క్రీడా పోటీలు గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసి వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించే వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తిరుపతి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో నిర్వహించిన పోటీలలో సుమారు 2,500 మంది క్రీడాకారులు, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజనాన్ని మెడ్డే మీల్స్ ద్వారా ఏర్పాటు చేసి అందించడం జరిగింది. మొదటి రోజు యోగ, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, చెస్ మరియు బాస్కెట్‌బాల్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. 29న హాకీ, ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల పోటీలు నిర్వహించబడనున్నాయి. పోటీలు నిర్వహించబడే వేదికలు తిరుపతి నియోజకవర్గం – శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎస్.వి. స్టేడియం, తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గం – ఎన్ఆర్ఎన్ కేవీకే స్టేడియం, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, చంద్రగిరి, గూడూరు నియోజకవర్గం – ఏఎఎస్ఆర్ స్టేడియం, గూడూరు సబ్ సెంటర్, గూడూరు, సూళ్లూరుపేట నియోజకవర్గం – ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గం – ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం, వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గం – ఎన్టీఆర్ కేవీకే మరియు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గం – ఎన్టీఆర్ కేవీకే స్టేడియం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సత్యవేడు, ఆయా క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారుల వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎన్. శశిధర్ తెలిపారు.

# భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి కలెక్టరేట్, జూలై 28 ప్రభాతవార్త :..

జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ 2, ఎల్ జి ఫేస్2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పిడి లు, రవీంద్ర రావు, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టిటిడి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ ఫేజ్ 2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ 1,2, 3 కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి శ్రీకాళహస్తి, ఏర్పేడు పూడి, గుమ్మడి పూండిగూడూరు, గూడూరురేణిగుంట, పాకాల తిరుపతి, తిరుపతి కాట్పడి అర్కోణం రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్ల రహదారులు నిర్మాణం, నాయుడుపేట–రేణిగుంట, రేణిగుంట కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ జి. నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్ మాండ్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ ఆధికారులు భాస్కర్, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబకలహాలతో దాడి: ఇల్లు ధ్వంసం

శ్రీకాళహస్తిరూరల్,జూలై 28 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం పెంకుల పాడు గ్రామంలోని అంగన్‌వాడి కార్యకర్త వాణి ఇంటిపై ఆమె అల్లుడు దాడి చేసి ఇంటిని ధ్వంసం చేసినట్లు రూరల్‌పోలీసులకు ఫిర్యాదు అందింది, రూరల్‌సిఐ అందించిన సమాచారం మేరకు ఫిర్యాది పిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.బాధితురాలు అందించిన సమాచారం మేరకు 2013లో తన కుమార్తె మౌనికకు బుచ్చినాయుడుకండ్రిగ మండలం జంబుగోళం గ్రామానికి చెందిన పి.కిరణ్‌తో వివాహం జరిగిగినట్లు వివరించారు. 11 సంవత్సరాల పాటు సజావుగా సాగిన వారి కాపురంలో తరువాత పొరపొచ్చాలు ఏర్పడ్డాయన్నారు. వారికి ఇద్దరుపిల్లలు హేమశ్రీ,కమల్‌అనే పిల్లలున్నారన్నారు.అయితే కిరణ్ కొంత కాలంగా మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవటం తరచూ గొడవలు జరిగితన కుమార్తెను రక్షణ నిమిత్తం తన గ్రామానికి తీసుకొచ్చినట్లు వాణి వివరించారు. రెండు సంవత్సరాలుగా కిరణ్ నాలుగుసార్లు తమ ఇంటిపై దాడి చేసి తమను గాయపరచాడన్నారు. నాలుగు రో జుల క్రితం కిరణ్ తండ్రి జానకి రామయ్య మనవరాలు హేమశ్రీకి ఫోన్ చైని తల్లికి వందనం డబ్బులు ఇవ్వాలని అడుగగా హేమశ్రీ మేమే వచ్చి కమల్‌ఫీజు స్కూల్ కడతామని చెప్పటంతో తల్లికి వందనం డబ్బులు ఇవ్వకపోవటంతో ఆగ్రహించిన కిరణ్ మంగళవారం మధ్యాహ్నం పెంకులపాడులోని తమపై దాడికి పాల్పడ్డాడని ఇంటిలో ఎవ్వరూ లేకపోవటంతో ఇంటి తలుపులు కిటికీలు ధ్వంసం చేసినట్లు పోలీసులకు పిర్యాదు చేసింది.ఈ మేరకు ఆమె రూరల్‌పోలీసులకు ఫిర్యాదు చేసారు. సిఐ ఇబ్రహీం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంజీఆర్ విగ్రహం వద్ద చెత్తపై వినతి

### న తొలగిస్తామని కమిషనర్ భరోసా

పుత్తూరురూరల్, జూలై 28 ప్రభాతవార్త:

పాత బస్టాండ్ వద్ద ఉన్న భారతరత్నం ఎంజీఆర్ విగ్రహం ముందు చెత్త పేరుకుపోవడంపై ఏఐఏడీఎంకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వి.అంబురోస్ విల్సన్ మున్సిపల్ కమిషనర్ డి.నాగేశ్వరరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. విగ్రహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి చెత్తను వెంటనే తొలగించాలని కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్ నాగేశ్వర్‌రెడ్డి,అక్కడ మెటీరియల్ రికవరీ సెంటర్(ఎంఆర్‌సీ) ఏర్పాటుకు తాత్కాలికంగా వ్యర్థాలు ఉంచామని, త్వరలోనే వాటిని పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఏడీఎంకే నాయకులు ఏవో గుణశీలం, పీకే ముత్తువేలు, టౌన్ కార్యదర్శి ఏవీ కైలాసం, జిల్లా కార్యదర్శి ముత్తు కుమరన్, పుత్తూరు ఎంజీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షుడు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కాశీ ప్రధానార్చకులు



శ్రీకాళహస్తి,జూలై 28 ప్రభాతవార్త

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరుని మంగళవారం కాశీ దేవాలయ ప్రధానర్చకులు శ్రీకాంత్‌మిస్రా కుటుంబసభ్యులతో దర్శించుకున్నారు. వారికి దక్షిణ గోపురం వద్ద మాజీ శాసనసభ్యుడు బియ్యపుమధు సూధనరెడ్డి వారి సహచరులు స్వాగతం పలికారు.కాగా ప్రోటోకాల్‌మేరకు ఆలయ ఎఇఓ లోకేష్‌బాబు, ఎపిఆర్ఓ రవిలు వేదపండితులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాశీ ప్రధానార్చకులు ఇక్కడ నిర్వహించే మహిమాన్విత మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకంను జరిపించుకున్నారు. తరువాత వారికి ఆలయ మర్యాదలతో మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు. కాగా అతిథుల విశ్రాంతి భవనంలో మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి శ్రీకాళహస్తిలో ప్రసిద్ది చెందిన కలంకారి కళాఖండం శాలువతో సత్కరించారు. ఆయనతోపాటు మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్, సురేష్, మున్నారాయల్,జయశ్యాం రాయల్, శశి, భాను, సతీస్,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూడ్ వీడియోలతో బెదిరించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

### - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి



తిరుపతి క్రైం, జూలై 28, ప్రభాతవార్త

తిరుపతి నగరంలోని ఉపాధ్యాయ నగర్, శ్రీనివాస టవర్స్‌లో నివసిస్తున్న ఓ మహిళను న్యూడ్ వీడియోలు ఉన్నాయని బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీనివాస టవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డిపై చట్టపరంగా అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి. సాయి లక్ష్మి డిమాండ్ చేశారు. బాధితురాలు తనపై లైంగిక దాడులతో పాటు, తనను మరియు తన పిల్లలను చంపేస్తానంటూ నిందితుడు బెదిరిస్తున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో, పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం స్వాగతించదగ్గ చర్య అని ఆమె పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రతకు విఘాతం కలిగించే ఇటువంటి నేరాలకు పాల్పడే వారిని చట్టం ముందు కఠినంగా శిక్షించాలని, అలాగే శ్రీనివాస టవర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి నుండి గంగాధర్ రెడ్డిని వెంటనే తొలగించాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలు ఇలాంటి వేధింపులు, బెదిరింపులకు భయపడకుండా వెంటనే పోలీసులను లేదా సంబంధిత అధికారులను ఆశ్రయించాలని ఆమె సూచించారు.

## స్విమ్స్ హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ జరిగిందన్న ప్రచారం పూర్తిగా నిరాధారం

తిరుపతి హెల్త్, జూలై 28, ప్రభాతవార్త: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) శ్రీ పద్మావతి వైద్యకళాశాల హాస్టళ్లలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు కొన్ని సామాజిక మాధ్యమాలు, ఇతర వేదికలలో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, నిరాధారమని స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తీవ్రంగా ఖండించారు. స్విమ్స్ హాస్టళ్లలో మొత్తం 1,147 మంది విద్యార్థులు (482 మంది ఎంబీబీఎస్, 665 మంది ఫిజియోథెరపీ మరియు నర్సింగ్ విద్యార్థులు) భోజనం చేయగా, 27వ తేది రాత్రి సమయంలో ఎంబీబీఎస్ విద్యార్థుల్లో ముగ్గురు మాత్రమే విరేచనాల లక్షణాలతో క్యాజువాలిటీకి వచ్చారని, వారికి తక్షణమే వైద్య చికిత్స అందించి ఆరోగ్యంగా హాస్టల్‌కు పంపినట్లు తెలిపారు. ఈ ఘటనను ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్లు పేర్కొనడం సరికాదని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న స్విమ్స్ యాజమాన్యం వెంటనే పలు తనిఖీలు చేపట్టిందని తెలిపారు. ఎంబీబీఎస్, బాలికల హాస్టళ్లలోని ఆర్.ఓ. ప్లాంట్లను పరిశీలించగా టిడిఎస్ విలువలు నిర్ణీత ప్రమాణాల కంటే చాలా తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. స్విమ్స్‌లోని మొత్తం 87 ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను ప్రతి రెండు నెలలకు ఒకసారి శుభ్రపరుస్తున్నామని, జూలై 21, జూలై 24 తేదిలలో ఎంబీబీఎస్, బాలికల హాస్టళ్ల ట్యాంకులను కూడా షెడ్యూల్ ప్రకారం శుభ్రపరిచినట్లు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో ఎస్వీయూ చెలగాటం!

## ఫలితాలు ఇవ్వండి.. లేకుంటే ఉద్యమమే: ఎస్ఎఫ్ఐ



తిరుపతి విద్య జూలై 27 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పీజీ మూడో, నాలుగో సెమిస్టర్ ఫలితాల విడుదలలో కొనసాగుతున్న జాప్యం వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిందని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్ ఆరోపించారు. నెలలు గడుస్తున్నా ఫలితాలు ప్రకటించకపోవడం విద్యార్థుల పట్ల విశ్వవిద్యాలయ అధికారుల నిరక్ష్య వైఖరికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో పీజీ విద్యార్థులు ఇప్పటికే కోర్సులు పూర్తి చేసి సర్టిఫికెట్లు పొంది ఉద్యోగాల్లో చేరుతున్నారని, కానీ ఎస్వీయూలో మాత్రం పరీక్షలు పూర్తై చాలా కాలమైనా ఫలితాలు విడుదల కాక విద్యార్థులు తీవ్ర అనిశ్చితిలో ఉన్నారని అన్నారు. ఫలితాల కోసం ఎదురు చూస్తూ వేలాది మంది యువత ఉద్యోగాలు, ఉన్నత విద్య అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వవిద్యాలయ అధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి స్పందన లేదని ఆయన విమర్శించారు. ఫలితాల జాప్యానికి బాధ్యత వహించాల్సిన అధికారులు సమాధానం చెప్పకుండా మూల్యాంకనం పూర్తికాలేదని సాకులు చెబుతూ బాధ్యతను అధ్యాపకులపై నెట్టివేస్తున్నారని ఆరోపించారు. తమ బాధ్యతను నిర్వర్తించలేని అధికారులు ఆ పదవుల్లో కొనసాగే నైతిక హక్కు లేదని వ్యాఖ్యానించారు.పీజీ ఫలితాల జాప్యంతో అనేక మంది విద్యార్థులు ఉద్యోగ నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోయారని, మరికొందరు సర్టిఫికెట్లు లేక స్వగ్రామాలకు వెళ్లి నిరుద్యోగులుగా కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఇది కేవలం పరిపాలనా లోపం కాదని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని విమర్శించారు.పీజీ ఫలితాలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో వేలాది మంది విద్యార్థులను సమీకరించి విశ్వవిద్యాలయం ఎదుట భారీ ఆందోళనలు చేపడతామని, అవసరమైతే మరో జెన్ జెడ్ ఉద్యమానికి శ్రీకారం చుడతామని అశోక్ కుమార్ హెచ్చరించారు.

## ఏకం క్షేత్రంలో నేడు గురుపూర్ణిమ వేడుకలు



వరదయ్యపాలెం, జూలై 28, ప్రభాతవార్త

గురు పూర్ణిమ పవిత్రమైన రోజున, పాలరాతితో నిర్మించబడిన అత్యద్భుతమైన నిర్మాణ కట్టడాలలో ఒకటైన ఏకం, తన తొలి గురు దర్శనాన్ని నిర్వహిస్తోంది. చెన్నై నుండి 80 కి.మీ, తిరుపతి నుండి 80 కి.మీ దూరంలో ఉన్న ఏకంను దాదాపు 50 వేల మంది భక్తులు సందర్శించి, ముక్తి గురు శ్రీ కృష్ణాజీ యొక్క ఇచ్ఛా సిద్ధి ఆశీర్వాదాలను పొంది, తమ జీవితాల్లో అద్భుతాలను, సమృద్ధిని అనుభవించనున్నారు. దేశం నలుమూలల నుండి భక్తులు ముక్తి గురు దర్శనం కోసం చేరుకుంటున్నారు, ఇది అందరికీ ఉచితంగా అందించబడుతుంది. వాతావరణం హిందూ భజనలు, వేద మంత్రోచ్చారణలు, కొనసాగుతున్న యజ్ఞాల పవిత్ర అగ్నితో ప్రతిధ్వనిస్తోంది. రాశి వనంలో, భక్తులు రాశి దోష నివారణ కోసం ప్రార్థనలు చేస్తూ, రాశి దేవతల ఆశీర్వాదాలను కోరుకుంటున్నారు. చెన్నై, ఢిల్లీ నుండి వచ్చిన కీర్తన బృందాలు రోజంతా ప్రదర్శనలు ఇస్తున్నాయి, వీరికి నాసిక్‌లోని త్రయంబకేశ్వర శివాలయం నుండి వచ్చిన నాసిక్ ఢోల్ డ్రమ్మర్ల బృందం తోడైంది. ఏకం క్షేత్రలోపల, ముక్తి గురు శ్రీ కృష్ణాజీ ఆసీనులై, అలంకరించబడిన సాంప్రదాయ పీఠంపై తన ముందు వరుసలుగా వెళ్తున్న భక్తులను ఆశీర్వదిస్తున్నారు. వాలంటీర్లు భక్తి కీర్తనలు, మంత్రోచ్చారణలను కొనసాగిస్తుండగా, భక్తులు నిశ్శబ్ద భక్తి, గౌరవంతో గురువు ముందు నుండి వెళుతున్నారు. ఈ రోజు వేడుకలు సాయంత్రం ఆనంద తన్మయంతో ముగియనున్నాయి, ఇది ఆనందం, వేడుకల సాయంత్రం, ఇందులో భక్తులు భజన సంకీర్తనలో మునిగిపోయి, భక్తితో పాడుతూ నృత్యం చేస్తారు. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. అంకితభావం గల వాలంటీర్ సేవా బృందాలు రోజంతా సేవలు అందిస్తున్నాయి.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఈచర్ వ్యక్తి దుర్మరణం



బైరెడ్డిపల్లి, జూలై 28 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం దేవదొడ్డి సమీపంలో ద్విచక్ర వాహనంలో వీకోట నుండి వస్తున్న బిల్ కలెక్టర్ సాదిక్ భాషా వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఈ చర్ లారీ గుద్దుకోవడంతో యాక్సిడెంట్ కు గురి అయ్యి రెండు కాళ్లు విరిగిపోయినవి. క్షతగాత్రున్ని 108 అంబులెన్స్ సహాయంతో పలమనేరు ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగినది. ఆసుపత్రి వద్ద క్షతగాత్రుడు మృతి చెందడం జరిగినట్లు బైరెడ్డిపల్లి డాక్టర్ విజయ చందర్ తెలియజేశారు.నెల ముందు ఇతని తండ్రి నజీర్ యాక్సిడెంట్ కు గురై మరణించడం జరిగినది.పో లీసులు కేసు నమోదు చేసారు.

## ఫ్లాగ్ ఫండ్ కింద హోంగార్డులక్కు చెక్కుల పంపిణి



తిరుపతి క్రైమ్, జూలై 28, ప్రభాతవార్త

విధి నిర్వహణలో, అనారోగ్య కారణాలవల్ల మరణించిన పోలీసు సిబ్బందిని అన్ని విధాల ఆదుకుంటామని మంగళవారం తిరుపతి ఎస్పి సుబ్బారాయుడు తన కార్యాలయంలో ప్రకటించారు. ఇందులో భాగంగా ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ హేమంత్ కుమార్ రెడ్డి సతీమణి యశోదమ్మకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తరువాత ఇద్దరు హోంగార్డులకు ఫ్లాగ్ పండు ద్వారా 15 వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ పోలీస్ కుటుంబ సభ్యుల సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంది అని భరోసా కల్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించినా, కుటుంబ బాధ్యతలు ఎదుర్కొంటున్నా, పోలీసు సిబ్బంది కుటుంబాలను ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. సంక్షేమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి సకాలంలో సహాయం అందేలా చర్యలు కొనసాగిస్తాం అని తెలిపారు. పోలీస్ కుటుంబాలు ఎలాంటి పరిస్థితుల్లోనూ ఒంటరిగా లేవనే భరోసాను జిల్లా పోలీస్ శాఖ

# పంచాయతీల అభివృద్ధికి రూ. కోట్లు!

## సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు,జూలై 28 ప్రభాతవార్త



కూటమి పాలనలో పంచాయతీల అభివృద్ధికి కోట్లరూపాయల నిధులు అందిస్తు న్నామని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కాసారం పంచాయతీలో విస్తృతంగా పర్యటించారు.ప్రభుత్వం ప్రకటించిన ఇంటింటికి కూటమి ప్రభుత్వం ప్రగతి అనే కార్యక్రమాల్లో భాగంగా ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. కాసరంలో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.11,28,02,540లు కేటాయించినట్లు వివరించారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రం నుంచి నిధులు సాధించటంలో విజయం సాధిస్తున్నారన్నారు.ఒరెండేళ్ళలో చేపట్టిన ప్రగతిని వివరిస్తూ ఈ ఫలాలు మీకందాయా? అని ప్రశ్నించారు.ఇప్పటి వరకు అమలు చేస్తున్న పథకాల్లో సూపర్‌సిక్స్‌గురించి సుధీర్‌రెడ్డి వివరిస్తు ఇంకేం కోరుకుంటున్నారని ప్రశ్నించారు.అయితే ఆయన పర్యటనలో తల్లికి వందనం అందరికి అందిస్తామని చెప్పారు. నేడు కరెంటు బిల్లులు,భూములు, వాహనాల లింక్ చేసి రద్దు చేయటం వల్ల చాలా మందికి రాలేదని ఎంఎల్ఏకు వివరించారు.పంచాయతీల అభివృద్ధికి అక్కడి ప్రజలకు సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మండలంలో పరిశ్రమల స్థాపనతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్గిస్టున్నట్లు సుధీర్‌రెడ్డి వివరించారు.ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు, రాష్ట్ర మాజీ కార్యదర్శి గాలి చలపతి నాయుడు,మాజీ మండలాధ్యక్షుడు మురళినాయుడు,మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ జయచంద్రనాయుడు,చింతపట్ల భాస్కర్‌నాయుడు,రాఘవులు యాదవ్,సంపూర్ణమ్మ,మాజీ సర్పంచ్ విమలమ్మ,రత్నం నాయుడు,సుబ్బు, బూత్‌కన్వీనర్లు దివ్య,గిరి,బాలాజి తదితరులు పాల్గొన్నారు.

### సిఎం రిలీఫ్ పండ్ చెక్కులు

శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కాసరం పంచాయతీలో ఇంటింటికి ప్రభుత్వ పథకాల కార్యక్రమాల్లో పాల్గొన్నపుడు గ్రామంలో ఆనారోగ్యంతో బాధపడుతూ విన్నవించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిది నుంచి మంజూరైన చెక్కులను అందించారు.ఈ నేపథ్యంలో రాంబట్ల పల్లిలోని సరస్వతి,సుబ్బలక్ష్మమ్మలకు రూ.70వేల చెక్కులను అందించారు.

## నిజాల ముందు నిలవలేక తప్పుదోవ పట్టిస్తున్నారు : శేఖర్ రెడ్డి

తిరుపతి రూరల్, జూలై 28 , ప్రభాతవార్త:

ఎన్నికల వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేస్తూ ప్రతిపక్షం చేస్తున్న ప్రచారానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుండి బలమైన కౌంటర్ వస్తోంది. ఈ నేపథ్యంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ భాగ్యనగరం శేఖర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చకు దారి తీసాయి. ప్రతిపక్ష నేతలు వాస్తవాలను మసకబార్చేందుకు అబద్ధాలనే ఆయుధంగా ఉపయోగిస్తు న్నారని వైకాపా నాయకుడు శేఖర్ రెడ్డి మండిపడ్డారు. సిఎం చంద్రబాబు శైలిని ప్రస్తావిస్తూ, అబద్ధాలను నిజాలుగా చూపించే రాజకీయాలకు ఇక ప్రజలు మోసపోవడం లేదు" అని స్పష్టం చేశారు. ఇదే ఎన్నికల వ్యవస్థ కింద 9 సంవత్సరాలు అధికారంలో ఉన్నవారు, ఇప్పుడు అదే వ్యవస్థపై అనుమానాలు వ్యక్తం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ఆయన విమర్శించారు. "అప్పట్లో గెలిచిన ఓట్లు సరైనవేనా? ఇప్పుడు మాత్రం ఎందుకు దొంగ ఓట్లు అంటున్నారు?" అంటూ కఠిన ప్రశ్నలు సంధించారు. ప్రతిపక్ష ఆరోపణలపై శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మీరు చెబుతున్నట్టు దొంగ ఓట్లు ఉంటే, మేమే అవన్నీ వేసి ఉంటే.. ఎన్నికల్లో మేమెందుకు ఓడిపోతాం?" అని ప్రశ్నించారు. వైకాపా పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థపై సంపూర్ణ విశ్వాసంతో పనిచేస్తోందని, ఎన్నికల ఫలితాలను గౌరవించడం తమ పార్టీ నిబద్ధత అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే తమ అసలైన అజెండా అని తెలిపారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటున్నారని, కేవలం ఆరోపణలతో రాజకీయ లాభం పొందే కాలం గడిచిపోయిందని శేఖర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. "ప్రజలు తీర్పు ఇస్తారు.. నిజం ఎప్పుడూ గెలుస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు.



## అమర్ రాజ రాజన్న ట్రస్ట్ కు ఎక్సెలెన్స్ అవార్డు...




రేణిగుంట జూలై 28 ప్రభాతవార్త

అమర్ రాజా సంస్థ మద్దతుతో నిర్వహింపబ డుతున్న రాజన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమర రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ 2026 సంవత్సరానికి అతి ప్రతిష్టాత్మకమైన సోషల్ ఇంపాక్ట్ ఎక్సలెంట్ అవార్డు లభించింది. ఈ అవార్డును హైదరాబాద్ ది అడ్రస్ కన్వెన్షన్ ఎగ్జిబిషన్ నర్సింగ్ నందు మంగళవారం పి ఎం ఐ పర్ల్ సిటీ చాప్టర్ హైదరాబాద్ వార్షిక అవార్డుల కార్యక్రమంలో మంగళవారం అమర్ రాజా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ డీల్ రవికుమార్, రాజన్న ఫౌండేషన్ మేనేజర్ బాలసుబ్రమణ్యం భారత ప్రభుత్వ మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు భారతదేశం దక్షిణాసియాకు సంబంధించి అంతర్జాతీయ ద్రవ్య నిధి కార్యనిర్వాహక డైరెక్టర్ కృష్ణమూర్తి, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అమర్ రాజా గ్రూప్ చైర్మన్ గల్లా జయదేవ్ , అమర్ రాజా సంస్థల ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు సంయుక్తంగా మాట్లాడుతూ అమర్ రాజా నైపుణ్యాభివృద్ధి కేంద్రం ద్వారా ఆధునిక పరిశ్రమల అవసరాలను గుర్తించి నైపుణ్య శిక్షణ, యువతకు కొత్త పరిశ్రమలపై అవగాహన కల్పించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాజన్న ఫౌండేషన్ హెడ్ రాళ్లపల్లి సతీష్ పాల్గొన్నారు .